నలుగురూ మెచ్చే నవల

# అమృతవర్షిణి




లక్ష్మణ్ బొట్ల

# అమృతవర్షిణి

అందమైన కొబ్బరి తోటలతో అలరారే కోనసీమ. అమలాపురం సుందరయ్య కాలనీలో అందమైన భవంతి తాత తండ్రులనుంచి వారసత్వంగా పొందాడు శ్రీనివాసరావు. డాబు, దర్పం, ఆస్థి, అంతస్తు, పలుకుబడి, హుందాతనం అన్నీ ఉన్నా పరమలోభి. శ్రీనివాసరావన్న సార్థకం చేసుకున్నాడు. వడ్డి కాసులవాడు వడ్డీకి వడ్డీ ఎలా రాబట్టుకుంటాడో ఇతను కూడా బంగారు కాసులు కుదువపెట్టుకుని వడ్డీలకి వడ్డీ రాబట్టుకుంటూ తరతరాలుగా వస్తున్న ఆస్తి పాస్తుల్ని మరింత రెట్టింపు చేస్తుంటాడు.

శ్రీనివాసరావు లోభత్వానికి తగ్గట్టే ముగ్గురూ కూతుర్లే. ఇద్దరు కూతుల్లకు పెళ్లిల్లు చేశాడు. మూడో కూతురు బి.కాం. చదువుతుంది. కొడుకులు లేని కారణాన చిన్న కూతురిని అతిగారాభంగా కొడుకులా పెంచుతాడు శ్రీనివాసరావు. ఆమె అడిగింది కాదనకుండా కోరిన మరుక్షణం ఆమె కళ్లముందుంచుతాడు.

సత్యం శ్రీనివాసరావు ఎదురింటిలో ఉంటున్నాడు. వృత్తి కానిస్టేబుల్. ప్రవృత్తి పాలవ్యాపారం. నిజాయితీపరుడు, కష్టజీవి. ఉద్యోగంతోపాటు పాల వ్యాపారం చేస్తూ ఉంటాడు. ఉదయాన్నే హోటల్స్‌కి పాలు పోయడం, డ్యూటీకి వెళ్లడం తప్ప ఏ ఇతర వ్యవహారాల్లోనూ తలదూర్చడు. సత్యం కొడుకు మోహన్. డిగ్రీ చదువుతున్న స్పోర్ట్స్ మెన్. తండ్రి చేస్తున్న పాల వ్యాపారానికి చేదోడుగా ఉంటాడనుకుంటాడు. కానీ సత్యం పాలక్యాన్‌తో బయలుదేరితే మోహన్ ట్రాక్ షూతో ఉదయాన్నే జాగింగ్‌కి లాగించేస్తుంటాడు.

సత్యం భార్య అన్నపూర్ణ. భర్త అడుగుజాడల్లో నడుచుకునే ఉత్తమ ఇల్లాలు.

శ్రీనివాసరావు ఇంటికి ఓ రైతు బంగారం కుదవ బెట్టడానికి వస్తాడు. గీచిగీచి కాసు బంగారం వీసం ఎత్తుకూడా లేదంటూ కొంచెం డబ్బిచ్చి పంపించేస్తాడు.

శ్రీనివాసరావు భార్య అనసూయను పిలిచి గుడికెళ్ళిన పిల్లలు ఇంకా రాలేదేమిటి అని వాకబు చేస్తుండగా అల్లుడూ కూతురు వస్తారు.

అన్నట్టు శ్రీనివాసరావు చిన్న కూతురే అమృత కథానాయిక. రుద్రమ

దేవిలా బాల్యం నుంచే మగరాయుడిలా పెరిగి పెద్దదయింది. రుద్రమను మించిన సాహసవంతురాలు. దేన్నీ లెక్కచేయదు.

శ్రీనివాసరావు కూతురు అమృత ఎదురింటి కానిస్టేబుల్ సత్యం కొడుకుతో ప్రేమలో పడుతుంది.

మోహన్, అమృత డిగ్రీ ఎగ్జామ్స్ వ్రాసి పరీక్షా ఫలితాల కోసం ఎదురుచూస్తూ ఉంటారు.

మోహన్ వరండాలో కాలుకాలిన పిల్లిలా తండ్రి రాకకోసం పచార్లు చేస్తుంటాడు. తండ్రి రాగానే న్యూస్ పేపర్ ఆత్రంగా లాక్కుంటాడు. ఎదురింటి మేడపైనుండి ఇదంతా గమనిస్తున్న అమృత పరుగున వచ్చి మోహన్ చేతిలో పేపరు లాక్కొంటుంది.

పెనుగులాటలో పేపరు రెండుగా చీలుతుంది. ఇద్దరి చేతిల్లోనూ రెండు ముక్కలు మిగులుతాయి. బి.కాం. సమాచారం మోహన్ దగ్గర ఉండిపోతుంది. బి.ఎస్.సి. సమాచారం అమృత దగ్గర ఉండిపోతుంది. ఒకరికి కావలసిన సమాచారం మరొకరి చేతిలో ఉండడంతో మళ్ళీ వచ్చి పేపర్లు మార్చుకుంటారు. రిజల్స్ చూసుకుంటారు. ఇద్దరూ పాసయ్యారు. కాకాపోతే చిన్న వ్యత్యాసం. అమృత సెకండ్ క్లాస్. మోహన్ ఆర్డినరీ.

మోహన్‌కి ఆర్డ్‌నరీ క్లాస్ రావడంతో సత్యం రుసరుసలాడుతాడు. అమృత సెకండ్ క్లాస్ మార్కులతో పాసయిందని తెలుసుకున్న శ్రీనివాసరావు కుటుంబం ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు.

పేపరు కోసం పెనుగులాడిన తరువాత మోహన్ అమృత తొలిస్పర్శకు కొత్త అనుభూతికి లోనవుతారు. వారి మనసులో తియ్యటి అలజడి మొదలైంది.

అక్క పిల్లలతో కొబ్బరి తోటకు వెళ్లి తిరిగి వస్తుండగా చెఱుకు గట్టుమీద దొంగచాటుగా సిగరెట్ త్రాగుతున్న మోహన్‌ని చూసి మాట్లాడుతుంది. వెళ్ళిపోతూ ఏపనైనా ధైర్యంగా చెయ్యాలిగాని ఇలా చాటుమాటుగా చేయకూడదు అని ఎగతాళి చేస్తూ వెళ్ళిపోతుంది.

అమృత భోజనం చేస్తుండగా చెరువు గట్టుపై జరిగిన సంఘటన గుర్తుకు వచ్చి నవ్వుకుంటుంది. అవే అనుభూతులతో బెడ్‌పై పడి ఊహల్లో విహరిస్తుంది.

బజారులో ఎదురెదురుగా వస్తున్న అమృత మోహన్ పొరపాటున దేష్

ఇచ్చుకుంటారు. ఓరకంట ఒకరినొకరు చూసుకుంటూ ఎవరిదారిన వారు వెళ్ళిపోతారు.

బస్టాండ్‌లో నిలబడ్డ మోహన్, మోటారు హెల్మెట్ వేసుకుని బైక్‌రైడ్ చేస్తూ వచ్చి అమ్మాయి హేండ్ బ్యాగ్ తీసుకుని పారిపోవడాన్ని గమనిస్తాడు. పట్టుకోవాలన్న ప్రయత్నంలో ఉండగా మోటారు సైకిల్ అదే స్పీడ్‌లో వెనక్కివస్తుంది. ఆ హేండ్ బ్యాగ్ అమ్మాయి చెయ్యిపట్టుకుని ముద్దు పెట్టుకుంటాడు. మోహన్ కోపంతో ఆ వ్యక్తిని పట్టుకోబోయి ఆ వ్యక్తి అమృత అని తెలుసుకుని షాకవుతాడు.

తెల్లవారుఝామున అన్నపూర్ణ కిచెన్ రూమ్‌లో టిఫిన్ చేస్తూ ఉంటే మోహన్ వాలీబాల్ తీసి ఆడుతుండగా, అన్నపూర్ణ పిలవగానే బాల్‌ని గాలిలోకి గట్టిగా కొడతాడు. అతను కొట్టిన షాట్‌కు పొరపాటున బంతి ఎదురుగా ఉన్న శ్రీనివాసరావు ఇంటి డాబాపై పడుతుంది. బంతికోసం గేటు తీసుకుని లోపలికి వెళతాడు. అమృత బాల్‌ని కాలుతో అదిమి ఇప్పుడు తీసుకో అని అన్నాది. మోహన్ బలవంతంగా తీసుకోపోయేసరికి అమృత పడిపోబోతూ గట్టిగా మోహన్‌ని పట్టుకుంటుంది. ఇద్దరిలో ఒకరకమైన ప్రేమ పుట్టుకొస్తుంది. అక్కడి నుండి ఇద్దరూ ఒకరినొకరు చూసుకోకుండా ఉండలేకపోతారు. వాళ్ళిద్దరినీ శ్రీనివాసరావు రెండో అల్లుడు గోపాలం గమనిస్తాడు. అప్పటినుండి వారిని ఓకంట కనిపెడుతూ ఉంటాడు.

అమృత వాళ్ళ మేడమీద నుండి పేపర్ రాకెట్ విసురుతుంది. అది గమనించిన మోహన్ చదువుతాడు.

సినిమా చూసి ఇంటర్‌విల్‌లో ఒకకూల్ డ్రింక్‌లో రెండు స్ట్రాలు వేసుకుని త్రాగుతున్న మోహన్ అమృతలను గోపాలం చూస్తాడు. కోపంతో ఇంటికెళ్లి విషయం చెబుతాడు. ఇంటికి తిరిగివచ్చిన అమృతను తండ్రి ప్రశ్నిస్తాడు. ఫ్రెండింటికి వెళ్ళానని అమృత చెప్పిన అబద్ధాన్ని నమ్మి గోపాలానికి చివాట్లు పెడతారు. ఈసారి గట్టి ఋజువులతో పట్టిస్తానని మనసులో నిశ్చయించుకుంటాడు.

బజారులో గోపాలం, జయ బట్టల షాప్‌కు వెళతారు. చాలాటైమ్ అవడంతో గోపాలం చిరాకుపడుతూ జయని బలవంతంగా షాపునుండి బయటికి తీసుకువస్తాడు. ఆమె అలగడంతో మళ్ళీ ఆమెను బుజ్జగించి ఐస్‌క్రీమ్ పార్లర్‌లో తీసుకెళ్తాడు. అక్కడ ఐస్‌క్రీమ్ తింటున్న అమృత, మోహన్‌లను చూస్తాడు. జయకి చూపిస్తాడు. జయ చూసేసరికి వాళ్ళ స్థానంలో వేరే వ్యక్తులుండటాన్ని చూసి నివ్వెరపోతాడు.

ఎవర్నో చూసి పొరబడి వుంటారని జయ అన్నమాటలకు అమృత వేసుకున్న డ్రెస్ ఆనవాలు చెప్పి ఇంటికి తీసుకువెళ్తాడు. ఇంటికి తిరిగివచ్చిన అమృత గోపాలం చెప్పిన డ్రెస్‌లో కాక వేరే డ్రెస్‌లో వుంటుంది. గోపాలం మళ్ళీ ఫూలవుతాడు. వీధిబయట నిలబడ్డ మోహన్‌ని అమృత విష్ చేయడం చూసిన గోపాలం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో నిలబడిపోతాడు. దెబ్బ మీద దెబ్బ తీస్తున్న అమృతను ఎలాగైనా దెబ్బ తీయాలన్న ఆలోచనతో ఇంట్లో శీర్షాసనం వేసి తలక్రిందుగా తపస్సు చేస్తాడు.

ఇంటిముందు బంతాడుతున్న మోహన్‌ని మేడపైనుండి చూసిన అమృత సైగతో పిలిచింది. ఒకరినొకరు చూసుకుని కళ్ళతోనే సంభాషించుకుంటున్నారు. మోహన్ బంతిపై మెసేజ్ వ్రాసి పైకి విసురుతాడు. సమాధానంగా రాకెట్ మెసేజ్ పంపిస్తుంది అమృత. మోహన్ పంపిన బంతి దొర్లుకుంటూ వచ్చి గోపాలానికి దొరుకుతుంది. అమృత పంపిన రాకెట్ మోహన్ తండ్రి సత్యం చేతిలో పడుతుంది.

అవకాసం కోసం ఎదురుచూస్తున్న గోపాలం బంతిని శ్రీనివాసరావు ముందుంచుతాడు.

సత్యం రాకెట్ మెసేజ్‌ను ఆధారం చేసుకుని శ్రీనివాసరావును దుర్భాషలాడుతాడు. సత్యం దూకుడుకు బంతి మెసేజ్ చూపించి అడ్డంపడతాడు గోపాలం. ఒకరినొకరు వార్నింగులిచ్చుకుంటారు.

అమృత బాధ్యతను గోపాలానికి అప్పగిస్తాడు శ్రీనివాసరావు. అమృతను గదిలోపెట్టి బంధిస్తాడు గోపాలం.

సత్యం ఇంటికి వచ్చి పోలీసు లాఠీ తీసి మోహన్‌ని కొట్టడానికి వెళతాడు. అంతలో తల్లి అన్నపూర్ణ వచ్చి అడ్డుకుంటుంది. మోహన్‌ని తిట్టి బయటికి వెళ్ళిపోతాడు సత్యం. మోహన్ తండ్రి ఆవేశాన్ని అర్థం చేసుకుని మౌనంగా ఉండిపోతాడు.

శ్రీనివాసరావు డైనింగ్ టేబుల్ మీద కూర్చుని పేపర్ చదువుతూ కాఫీ త్రాగుతుంటాడు. వంటగదిలో నుండి అనసూయ వచ్చి పెద్దళ్ళుడు వెంకటేశ్వరరావు, లక్ష్మి వస్తున్నారు. స్టేషన్‌కి కారు పంపించారా అని అడుగుతుంది. పంపించానులే అని ధీమాగా చెబుతాడు శ్రీనివాసరావు. మాటల్లోనే కారు హారన్ వినబడుతుంది. వెంకటేశ్వరావు, లక్ష్మి ఇద్దరూ లోనికి వస్తారు. ఎదురుగా అన్నపూర్ణ వెళ్ళి పలకరిస్తుంది. ముందు వాళ్ళని ఫ్రెషప్ అవనీయవే తరువాత మాట్లాడదాం అన్నాడు

శ్రీనివాసరావు. అమృత గురించి తెలుసుకున్న వెంకటేశ్వరరావు అమృత గదిలోకి వెళ్ళి ఆమెకు చెబుతాడు. ప్రేమించుకుంటే సరిపోదు, పెళ్ళి చేసుకోవడానికి ధైర్యం కావాలి అనగానే అమృత మొహంలో అమృత మొహంలో ఆనందంతో బావ దగ్గరకు వెళ్లింది. వెంకటేశ్వరరావు ఆమెను ఆశీర్వదిస్తాడు. కళ్యాణ ప్రాప్తిరస్తు అంటాడు. సిగ్గుతో ఆమె అక్కడ నుండి వెళ్ళిపోతుంది. అమృత కోరుకున్న వాడితో పెళ్లి చేయడం మంచిదని వెంకటేశ్వరావు శ్రీనివాసరావుకు చెప్తాడు. శ్రీనివాసరావు ఆకలితో ఉన్న సింహంలా గర్జిస్తాడు. వెంకటేశ్వరరావు మావగారిని పట్టించుకోకుండా అక్కడి నుండి వెళ్ళిపోతాడు.

తెల్లవారేసరికి అమృత గదిలో లేకపోవడాన్ని గమనించిన పనిమనిషి అప్పయ్యమ్మ ఇంట్లోవాళ్ళకు తెలియజేస్తుంది. గదిలో దొరికిన ఆధారాలను బట్టి అమృత లేచిపోయిందన్న నిర్ధారణకు వచ్చి గొల్లుమంటారు. మోహన్‌కు శాపనార్థాలు పెడతారు.

సత్యం నైట్ డ్యూటీ చేసి ఇంటికి వస్తాడు. సైకిల్ స్టాండ్ వేసి క్యాప్, లాఠీ పట్టుకుని ఇంటిలోకి వెళతాడు. అప్పటికే అన్నపూర్ణ మోహన్ కనిపించకపోయేసరికి కంగారు పడుతూ ఉంటుంది. ఎప్పటిలాగే సత్యానికి అన్నపూర్ణ కాఫీ ఇస్తుంది. సత్యం ఇల్లంతా చూస్తాడు. మోహన్ లేకపోవడాన్ని గమనించి శ్రీనివాసరావు ఇంట్లోని అలజడిని బట్టి తన కొడుకు అమృతను లేవదీసుకుపోయాడన్న నిర్ధారణకు వస్తాడు.

గోపాలానికి వెంకటేశ్వరరావుకి మాటా మాటా పెరుగుతుంది.

శ్రీనివాసరావు బావమరిది వరప్రసాద్ వచ్చి అమృత ఎక్కడున్నా వెతికి పట్టుకొచ్చి అప్పగిస్తానని ధైర్యం చెబుతాడు.

అమలాపురం నుండి పారిపోయి వచ్చిన మోహన్ అమృతలు విశాఖపట్నం చేరుకుంటారు. యూనివర్సిటీలో ఉన్న ఫ్రెండ్‌ని కలవాలని మోహన్ ప్రయత్నం విఫలం కావడంతో చేసేది లేక అద్దె ఇల్లు కోసం వెతుకుతారు. వాల్తేరులో ఓ ఇంటిదగ్గర టు లెట్ బోర్డు కనబడుతుంది. అది చూసి ఇద్దరూ అక్కడికి వెళతారు. తలుపు కొడతారు. ఇల్లు అద్దె ఎంత అని అడుగుతారు. ఇంటి ఓనరు ఒకసారి ఇల్లు అంతా చూసుకోమని చెబుతారు. కొండలరావు, రమాప్రభలు అడ్వాన్సు తీసుకుంటూ మీ ఇద్దరూ ఫేమిలీయేనా అని అడుగుతారు. ఒకరినొకరు చూసుకుంటూ అవునని చెబుతారు.

తెల్లవారుఝామున ఇద్దరూ బీచ్‌లోకెళ్ళి కూర్చుంటారు. అమృత వస్తున్న అలలను చూస్తూ ఉంటాది. మోహన్ మనసులో ప్రేమించుకున్నాం గాని పెళ్ళి చేసుకుని సంసారం ఉండాలని ఇలాంటి ఆలోచనలు నాకెప్పుడూ రాలేదని అనుకుంటాడు. ఇప్పుడు ఏం చేయను దేవుడా అనుకుంటాడు. గోపాలం పంపిన రౌడీలు మోహన్‌ని కొడతారు. అమృతాని జుట్టు పట్టుకుని గోపాలం లాక్కెళతాడు. అటువైపు బీచ్ రోడ్డుమీద పరుగెట్టుకుంటూ వెళుతున్న యువకులకు హెల్ప్ హెల్ప్ అనే కేకలు వినబడతాయి. రౌడీలపై తిరగబడి మోహన్ అమృతలను రక్షిస్తారు.

మేము యూనివర్సిటీ స్టూడెంట్స్. మీరు ఏమీ భయపడక్కరలేదు. ధైర్యంగా ఉండండి. మీ ఇద్దరికీ పెళ్ళి జరిపిస్తాం. వాళ్ళు చెప్పే మాటలకి ఇద్దరిలో ఉత్సాహం వచ్చింది. మరుసటి రోజు విద్యార్థులందరూ కలిసి వాళ్ళిదరికీ వైభవంగా పెళ్ళి జరిపించి, స్టార్ హోటల్‌లో రూమ్ ఇచ్చి విష్ యు హేపీ మ్యారేజ్ లైఫ్ అని చెప్పి వెళ్ళిపోతారు.

మంచిరోజు చూసుకుని కొండలరావు ఇంట్లో దిగుతారు. హోటల్ నుండి భోజనం తెచ్చుకుని పూర్చిచేసిన వారికి అనూహ్యంగా పార్శిల్ పేపరులో 'కొడుకు చేసిన నేరానికి కానిస్టేబుల్ సత్యం సస్పెన్షన్' అన్న హెడ్డింగ్ వారి కంటపడుతుంది. మోహన్ వెంటనే ఊరు వెళ్లాలని నిశ్చయించుకుంటాడు. అమృత సలహా ప్రకారం అమలాపురంలో ఉన్న అమృత మిత్రురాలు లావణ్యను కలిసి విషయాన్ని చెబుతుంది. లావణ్య ఆదర్శవంతురాలు, మంచికి మారుపేరు అయిన ఒక లాయర్‌ను మీకు పరిచయం చేస్తాను అని చెబుతుంది. అక్కడి నుండి ఆమె వెళ్ళిపోతుంది.

తెల్లవారింది. అమృత, లావణ్య ఇద్దరూ లాయర్ ఇంటికి వెళతారు. జయప్రద విషయం తెలుసుకుని పోలీస్ స్టేషన్‌కి తీసుకువెళ్ళి ఎస్.పి సమక్షంలో వారి పెళ్ళి జరిపిస్తుంది. మోహన్ వాళ్ళ నాన్న సత్యం గురించి తెలుసుకుని సస్పెన్షన్ రద్దు చేయిస్తుంది.

పోలీసుల సమక్షంలో పెళ్లి చేసుకున్న కొత్త జంటను ఇటు సత్యంకాని, అటు శ్రీనివాసరావుగాని పిలవకపోవడంతో మరల వైజాగ్ వెళ్ళిపోతారు.

కోపంతో ఉన్న శ్రీనివాసరావు దగ్గరకు పోలీస్ స్టేషన్‌లో పెళ్ళి అన్న అమృత, మోహన్‌లకు సంబంధించిన న్యూస్ పేపరు తీసుకొచ్చి చూపిస్తాడు గోపాలం. శ్రీనివాసరావు మరింత మండిపడతాడు. ఆ కోపంలో గోపాలాన్ని చూసి నానా దుర్భాషలాడుతాడు. పౌరుషంతో భార్యా పిల్లలను తీసుకుని గోపాలం ఊరు వెళ్ళిపోతాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Amruta+Varshini+Shaili+Publications**

* * *